క్లుప్తంగా

ప్లాస్టిక్ నిర్మూలనపై తీర్మానం


తీర్మానం చేసిన నచ్చన్ఎల్లాపూర్ జీపీ పాలకవర్గం

కడెం: మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనకు పంచాయతీ పాలకవర్గం ముందుకొచ్చింది. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్లాస్టిక్ నిర్మూలనపై తీర్మానం చేశారు. ఇకపై గ్రామంలో ఏదైనా ఫంక్షన్లకు ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించకుండా పంచాయతీ తరఫున స్టీల్‌ప్లేట్లు, గ్లాసులను కొనుగోలు చేశారు. ఎంపీవో ఉపేందర్, సర్పంచ్ బొడ్డు గంగన్న, కార్యదర్శి రమాదేవి, కిషన్‌నాయక్, కమలాకర్, లక్ష్మణ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే


సర్వే నిర్వహిస్తున్న సభ్యులు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో సోమవారం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్వహించారు. సిగ్మా రీసెర్స్ సెంటర్ సభ్యులు ఇంటింటికి వెళ్లి కుటుంబ నియంత్రణ, మాతాశిశు సంరక్షణ, పోషణ, వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వివరాలతోపాటు తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై సర్వే చేపట్టారు. జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సర్వే నివేదికను ఇంజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ ఆర్గనైజేషన్ వారికి అందిస్తామని వారు తెలిపారు. సర్పంచ్ ముత్యంరెడ్డి, సెక్రటరీ విక్రమ్‌రాజ్, వార్డు మెంబర్లు రవికిరణ్, లక్ష్మీనారాయణ, జె.శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, సంస్థ ఆర్గనైజేషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం


పొన్కల్‌లో చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న రైతులు

మామడ: మండలంలోని పొన్కల్, కొరిటికల్ గ్రామాల్లో పసుపు రైతులు సోమవారం ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు కేటాయించడంతో వారు హర్షం వ్యక్తంచేశారు. ఎన్నోఏళ్ల కలను సాకారం చేసిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ, రైతు సంఘాల నాయకులు బాపురెడ్డి, రాజారెడ్డి, లింగారెడ్డి, చిన్నారెడ్డి, నరేశ్, గోవర్ధన్‌రెడ్డి, రవి, ఆశన్న, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ శోభాయాత్ర

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్‌లో గణేశ్ శోభాయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. గత 13 రోజులుగా భక్తులతో పూజలందుకున్న వినాయకులు శోభాయాత్ర సోమవారం సాయంత్రం వరకు సాగింది. కనకాపూర్ జాతీయ రహదారిపై భారీ వినాయకులు చేరాయి. జాతీయ రహదారిపై యువకుల నృత్యాలు అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

లింగాపూర్ మండలం వద్దు

కడెం: మండలంలోని లింగాపూర్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేయవద్దని ధర్మాజీపేట్, నచ్చన్ఎల్లాపూర్, కొత్త మద్దిపడగ, నర్సాపూర్, పాతమద్దిపడగ, లక్ష్మీసాగర్ గ్రామాల సర్పంచులు, ప్రజలు తెలిపారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు జడ ఇందూర్ నేత, సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకుడు సునారికారి రాజేశ్, మాజీ సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడారు. కొందరు నాయకులు స్వార్థ రాజకీయాల కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండానే లింగాపూర్ మండల ప్రతిపాదనలు చేస్తున్నారని తెలిపారు. తాము నూతన మండలానికి వ్యతిరేకమని, కడెం మండలంలో కొనసాగుతామని తెలిపారు. పంచాయతీలు తీర్మానాలు చేసి తహసీల్దార్, డీపీవో, కలెక్టర్‌ను మంగళవారం అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. నర్సాపూర్ సర్పంచ్ బాదురావు ఉన్నారు.

నూతన మండలంగా ప్రకటించాలి

లింగాపూర్ జీపీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ ఈనెల 4న జిల్లా కేంద్రానికి వస్తున్న మంత్రి కేటీఆర్.. లింగాపూర్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని కోరారు. మల్లేశ్, గంగాధర్, వెంకన్న ఉన్నారు.

జాతిపితకు నివాళి

• ఘనంగా గాంధీ జయంతి


భైంసాటౌన్ :గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్/లక్ష్మణచాంద/కడెం/కుంటాల/నర్సాపూర్(జి)/మామడ/తానూరు/లోకేశ్వరం/దస్తురాబాద్/భైంసారూరల్/భైంసాటౌన్/సోన్/ఖానాపూర్: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జి సయ్యద్ హైదర్ పూలమాల వేశారు. రవి, సాయి, మహమ్మద్ మూసేబ్, అఖిఫ్, మీకైల్, జిబ్రయిల్ పాల్గొన్నారు.

- లక్ష్మణచాంద తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో జయంతి వేడుకలు జరిగాయి. తహసీల్దార్ శ్రీలత, ఎంపీపీ అడ్వాల పద్మ, జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో నసీరుద్దీన్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి రమేశ్, ఏపీవో ప్రేమల, సర్పంచులు పాల్గొన్నారు.
- కడెంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేశ్ పూలమాల వేసి నివాళర్పించారు.
- కుంటాల మండల పరిషత్ కార్యాలయంలో జయంతిని నిర్వహించారు. ఎంపీపీ అప్కగజ్జారాం యాదవ్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల కన్వీనర్ ప్రదీప్ కుమార్,ఎంపీవో రహీం, ఆర్ఐ అడెల్లు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, కోఆప్షన్ మెంబర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.
- నర్సాపూర్(జి)పంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, జెడ్పీటీసీ చిన్న రామయ్య, ఉప సర్పంచ్ సట్ల సాయేందర్ తదితరులు పాల్గొన్నారు.
- మామడ మండలంలోని అన్ని గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- తానూరు మండలంలోని గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, సర్పంచ్ ఆనంద్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉత్తం బాలేరావ్, మాజీ సర్పంచ్ గంగాధర్ తదితరులు ఉన్నారు.
- ముధోల్‌తోపాటు గ్రామాల్లో గాంధీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేశారు.
- లోకేశ్వరం మండలంలోని అన్ని గ్రామాల్లో గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో సోలమాన్‌రాజ్, వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, నాయకులు చిన్నోల్ల భోజారెడ్డి, ఆజోబ పటేల్, అనిల్ సాహెందర్, మాజీ సర్పంచులు శ్రీనివాస్, బోగ్గుట నర్సయ్య ఉన్నారు.
- దస్తురాబాద్‌లోని గాంధీ విగ్రహానికి సర్పంచ్ నిమ్మతోట రాజమణి పూలమాల వేసి నివాళులర్పించారు. 13 గ్రామ పంచాయతీల్లో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభలు నిర్వహించి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ, ఉపాధి పనులపై తీర్మానాలు చేశారు.
- భైంసా మండలంలోని దేగాం, వానల్‌పాడ్, సుంక్లి, మాటేగాంతోపాటు గ్రామాల్లో ఉన్న గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
- మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకుని భైంసాలోని గాంధీగంజ్ వద్ద పలువురు నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనంద్‌రావుపటేల్, అంజాద్‌షేక్, తదితరులున్నారు. అలాగే తపస్ ఆధ్వర్యంలో లాల్‌బహదూర్ శాస్త్రి, గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పించారు. జిల్లా గౌరవాధ్యక్షులు జి. రాజేశ్వర్ విఠల్‌రెడ్డి, రాసమల్లు రాజేశ్వర్, రవీందర్, సాయన్న పాల్గొన్నారు.


కడెం: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తూ..

- సోన్ మండలంలోని గ్రామాల్లో గాంధీ జయంతిని నిర్వహించారు. సర్పంచ్ అంకం గంగామణి, ఉప సర్పంచ్ స్వామి, కార్యదర్శి భూపాల్‌రెడ్డి, వీడీసీ సభ్యులు సాగర్, రవి జ్ఞానేశ్వర్ ప్రేమ్‌సాగర్, దత్తాద్రి, శ్రీనివాస్, దయాసాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.
- ఖానాపూర్‌లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ క్యాంప్ కార్యాలయంలో గాంధీ జయంతిని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్‌తోపాటు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటాలకు పూలమాల వేశారు. సింగాపూర్‌లో సర్పంచ్ రామకృష్ణ, తర్లపాడ్ గ్రామంలో నాయకుడు పెద్ది నర్సయ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు.


కుంటాలలో..


లోకేశ్వరం మండలం ధర్మోరలో..


ముధోల్‌లో..


తానూరు మండలం భోసిలో..


లక్ష్మణచాందలో..


భైంసా పట్టణంలో..


సోన్ మండలం న్యూవెల్మల్‌లో..


నర్సాపూర్(జి): నివాళులర్పిస్తున్న నాయకులు


ఖానాపూర్ మండలం సింగాపూర్‌లో..

హెల్త్‌సెంటర్‌లో గ్రామసభ


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ధనరాజ్

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలోని రాంనగర్ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. డీఎంహెచ్‌వో ధనరాజ్ హాజరై ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను వివరించారు. మాతాశిశు సంరక్షణ సేవలు, రక్తహీనతకు చికిత్స, పిల్లల వ్యాధినిరోధక టీకాలు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారన్నారు. రేషన్ కార్డుదారులందరూ ఆయుష్మాన్ భవ కింద రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌కు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, కౌన్సిలర్ రఘువీర్, వైద్యాధికారి శ్వేత, మాస్ మీడియా అధికారి రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు మతీన్, రమణ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

ఖానాపూర్: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని పేటా సంఘం జిల్లా అధ్యక్షుడు భుక్య రమేశ్‌నాయక్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ముందుగల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాస్థాయి అండర్–14, 17, 19 ఆర్చరీ క్రీడలను ప్రారంభించారు. ఆర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాపురావు, పీఈటీలు, రమణరావు, క్రాంతి, రవీందర్‌గౌడ్, పొశెట్టి, మారుతి, అంబేటేకుమార్, బుక్య గోవింద్, రాసమల్ల అశోక్ తదితరులు ఉన్నారు.

మహిళ అదృశ్యం

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్‌కు చెందిన రాజూర నిర్మల (25) అదృశ్యమయ్యారు. శనివారం ఉదయం నుంచి కనిపించకపోవడంతో ఆమె ఆచూకీ కోసం భర్త గంగయ్య ఎంత వెతికినా దొరకలేదు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్సై దేవేందర్‌గౌడ్ తెలిపారు.

వివాహితపై దాడి చేసిన వ్యక్తిపై కేసు

నర్సాపూర్ (జి): మండలంలోని టెంబుర్ని గ్రామానికి చెందిన చక్రలింగేశ్వర టెంపుల్ మాజీ చైర్మన్ తొడిశెట్టి సుధాన్ అదే గ్రామానికి చెందిన ఓ వివాహితపై సోమవారం దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై దేవేందర్‌గౌడ్ తెలిపారు.

గాంధీ విగ్రహానికి ఆశలు, అంగన్‌వాడీల వినతి


నిర్మల్‌చైన్‌గేట్: వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు


లోకేశ్వరంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న ఆశ కార్యకర్తలు

నిర్మల్‌చైన్‌గేట్/లక్ష్మణచాంద/లోకేశ్వరం/కుంటాల/దస్తురాబాద్/ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని వివిధ మండలాల్లో సోమవారం గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆశలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఆశ యూనియన్ నాయకులు భాగ్య, చంద్రకళ, రామలక్ష్మి, స్రవంతి, లక్ష్మి, రాధా, లత, సుధా, ప్రమీల, సుజాత, సంగీత, అనురాధ, మంగ, లావణ్య పాల్గొన్నారు.

- లక్ష్మణచాందలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి వినతపత్రం సమర్పించారు. అంగన్‌వాడీ సంఘం మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, సభ్యులు సుజాత, సునీత, గంగామణి, రాజామణి పాల్గొన్నారు.
- లోకేశ్వరంలో ఆశ కార్యకర్త సంఘం మండల అధ్యక్షురాలు నందకుమారి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. విజయ, రాణి, సుజాత, కమలతాయి, గోదావరి, కల్యాణి, స్వప్న, సాయన్న, అనురాధ, సవిత ఉన్నారు.
- తమ సమస్యలు పరిష్కరించాలని కుంటాలలో ఆశ కార్యకర్తలు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఇంద్రమాల,మమత ,విజయ, లక్ష్మి, దేవకి తదితరులు ఉన్నారు.
- దస్తురాబాద్‌లో ఆశకార్యకర్తలు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఆశ కార్యకర్తలు అనసూర్య, సుజాత, గోదావరి, లక్ష్మి, రాజమణి ఉన్నారు.
- ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఖానాపూర్, పెంబి మండలాల ఆశవర్కర్లు గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

భైంసాటౌన్: ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్ కుమార్ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఎదుట చేపడుతున్న ఆశవర్కర్ల నిరవధిక సమ్మెకు సోమవారం మద్దతు తెలిపారు. కనీస వేతనం రూ.18 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, బీమా, తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు


మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: స్థానిక మంజూలాపూర్‌కు చెందిన 70 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పారు. మామడ మండలం లింగాపూర్, రాయదారి తండాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మంత్రి తెలిపారు. మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి ఉన్నారు.

పులాజీ బాబా వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి

ప్రియదర్శినినగర్‌లో గల పరమహంస సద్గురు పులాజీ బాబా ధ్యానకేంద్రంలో సోమవారం నిర్వహించిన 22వ వార్షికోత్సవంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులాజీ బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ పాట్నాపూర్‌లోని బాబా సిద్ధేశ్వర్ సంస్థాన్‌కు భక్తుల సౌకర్యార్థం కోసం రూ.2కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి, రాంచందర్, కేశవ్ దాదా, వామన దాదా, తుకారం సాగర్, ప్రకాశ్, జయంతిరావు, పాల్గొన్నారు.

భవనానికి స్థలం కేటాయించాలి

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకేంద్రంలో యాదవుల సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతోపాటు నిధులు మంజూరు చేయాలని సభ్యులు కోరారు. కలెక్టరేట్ ఆవరణలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి, భవన ఏర్పాటుకు హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు రమేశ్, కర్రోళ్ల శంకర్ యాదవ్, ఈసవోయిన దేవేందర్ యాదవ్, మల్లేశ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, మల్లయ్య యాదవ్, గణేశ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఆర్థికసాయం అందజేత

కడెం: మండలంలోని పాత మద్దిపడగ గ్రామానికి చెందిన కర్కాల శేఖర్ ఇటీవల డెంగీతో మృతిచెందాడు. జై జవాన్..జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ ప్రవీణ్, ఫౌండేషన్ సభ్యులు బుగ్గారం లింగన్న, నరేందర్, మోహన్, రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

ఖానాపూర్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో ఇటీవల వినాయక నిమజ్జనం సందర్భంగా విద్యుత్ ప్రమాదంలో తీవ్రగాయాలై చికిత్స పొందుతున్న చిన్నారులకు పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం పలువురు విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘనాయకులు రూ.11వేలను బాధిత కుటుంబీకులకు అందజేశారు.

ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు

లక్ష్మణచాంద: ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు మండల ముదిరాజ్‌లు తరలివెళ్లారు. జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన సభకు గ్రామాలకు చెందిన ముదిరాజ్‌లు బైక్, ట్రాక్టర్ల ర్యాలీతో వెళ్లారు.

ముదిరాజ్‌ల భారీ ఊరేగింపు

ఖానాపూర్: పట్టణంలోని ప్రధాన రహదారితోపాటు పలుకాలనీల్లో తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల కులసభ్యులు జిల్లా కేంద్రంలోని ముదిరాజ్‌ల ఆత్మగౌరవసభకు వాహనాల్లో తరలివెళ్లారు.

స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతాం

భైంసా: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ బాసరగా తీర్చిదిద్దాలని సర్పంచ్ లక్ష్మణ్‌రావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బాసరలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. వివేకానంద చౌక్‌లో రోడ్లను ఊడ్చి చెత్తాచెదారం తొలగించారు. బాసర ఈఓ గోవిందరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

లోకేశ్వరం: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సోలమాన్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ అవరణలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్‌లో తయారైన సేంద్రియ ఎరువుల ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేశారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు జయసాగర్‌రావు ఉన్నారు.

రక్తదానం

నిర్మల్‌టౌన్: మంత్రి ఐకేరెడ్డి వ్యక్తిగత పీఏ నాలం శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా 30 మంది యువకులు జిల్లా కేంద్రంలోని వెటర్నరీ ఆస్పత్రిలో సోమవారం రక్తదానం చేశారు. అనంతరం గర్భిణులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

భైంసాటౌన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని భైంసా ప్రభుత్వ ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్ అన్నారు. పట్టణంలోని గాంధీగంజ్ మార్కెట్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు, ఇతరులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అలాగే రైతులు, భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం

సోన్: మండల కేంద్రంలో పైప్ లైన్ పనులను జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి ప్రారంభించారు. పీఎస్‌సీఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, మండల అధ్యక్షులు మోహినొద్దీన్, లెంకా బుచ్చన్న, ఉప సర్పంచ్ రాజేశ్వర్, ఆకుల ముత్తన్న, ,శ్రీనివాస్, గంగయ్య, నర్సయ్య, జక్క రాజేశ్వర్, అబుద్ ఉన్నారు.

బీజేపీకి పట్టం కట్టాలి

భైంసారూరల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావుపటేల్ అన్నారు. మండలంలోని మహాగాం గ్రామంలో సోమవారం పల్లె పల్లెకూ బీజేపీ గడపగడపకూ మోహన్‌రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

కష్టపడి చదివితేనే కొలువు

కుంటాల: కష్టపడి చదివితే కొలువు సాధ్యమని ప్రముఖ సినీ,గేయ రచయిత తాటి శివ పేర్కొన్నారు. తనవంతుగా రూ.5వేలు వెచ్చించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు స్థానిక గ్రంథాలయంలో సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా నాయకులు కళ్యాణ్ గజేందర్, జక్కుల గజేందర్, మాధవరావు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ స్కీంల పేరిట భారీ స్కాంలు'

నిర్మల్‌చైన్‌గేట్: గడిచిన 9 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్కీంల పేరిట భారీ స్కాంలు చేశారు తప్ప ప్రజలకు చేసిన అభివృద్ధి ఏంటని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామానికి చెందిన దాదాపు 350 మందికి పైగా యువకులు, మహిళలు సోమవారం మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజల బతుకులు భారంగా మారాయని, ఉద్యోగాల కల్పనలో యువతను మోసం చేశారన్నారు. నిజామాబాద్‌లో మంగళవారం నిర్వహించే జనగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు అయ్యన్నగారి భూమయ్య, సామ రాజేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు కరిపె విలాస్, నారాయణ, వీరయ్య, శ్రావణ్‌కుమార్, శేఖర్, రతన్ పటేల్, రాజు, లక్ష్మారెడ్డి, రంజిత్, అయిండ్ల మధు, ముత్యంరెడ్డి, కరణ్‌సింగ్, తిరుమలచారి, గంగయ్య, దేవన్న, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్మీ అధికారికి సన్మానం


సన్మానిస్తున్న సర్పంచ్, జెడ్పీటీసీ

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన బి.శ్రీనివాస్ భారత ఆర్మీలో గత 17 ఏళ్లుగా సేవలందించి రెండు రోజుల క్రితం ఉద్యోగ విరమణ పొందారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శ్రీనివాస్ దంపతులను సోమవారం సన్మానించారు. సర్పంచ్ ముత్యంరెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, సహకార కళాశాల అధ్యక్షుడు కొట్టూరి నారాయణ, జీపీ కార్యదర్శి విక్రమ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం


వినోద్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

తానూరు: ఆర్మీలో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొంది సోమవారం స్వగ్రామమైన బెల్‌తరోడాకు చేరుకున్న ఆర్మీజవాన్ గోపా వినోద్‌కు గ్రామస్తులు సన్మానించారు. గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు, బంధువులు స్వాగతం పలికారు. ప్రధాన రహదారి నుంచి గ్రామం వరకు ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ గోపా సాయినాథ్ ఉన్నారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

సోన్: న్యూవెల్మల్ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆయుష్మాన్‌భారత్, ఆరోగ్యశ్రీ సేవలపై జిల్లా టీం లీడర్ భూమారెడ్డి అవగాహన కల్పించారు. సర్పంచ్ అంకం గంగామణి, ఉప సర్పంచ్ గడ్డం స్వామి, కార్యదర్శి భూపాల్‌రెడ్డి, ఆరోగ్య మిత్రలు రజిత, అశ్విని, సాగర్, రవి, దత్తాద్రి, ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్, సురేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.